## హర్యానాయక్‌కు ఘన నివాళి




మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్, జనవరి 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మైసిగండి గ్రామానికి చెందిన హర్యా నాయక్ గురు వారం మృతి చెందారు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డిలు హర్యానాయక్ మృతదేహానికి పూలమాలల తో నివాళి అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్యా నాయక్ చేసిన సేవలను కొని యాడారు, నివాళి అర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్, లచ్చిరాం నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్

# వార్త



## మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన మహ్మద్ అలీఖాన్ బాబర్



ఒబేదుల్లా కొత్వాల్‌ను కలుసుకున్న షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 2) :** మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌ను షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ గురువారం మర్యాదపూర్వకంగా కలు సుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు నాయక్, మొహమ్మద్ ఇబ్రహీం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అలీం సఖిబ్‌లు ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మైనార్టీల నిధులు, పథకాల గురించి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో చర్చించినట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

### ఎమ్మెల్యే కాలె యాదయ్య



డిజిటల్ తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య



**నవాబుపేట జనవరి 2,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యానందించాలని చెవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హులైన ఉపాధ్యాయులుంటారని వారితోనే సాధ్యమని అన్నారు. గురువారం పులుమామిడి ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. ప్రభుత్వం మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అందుకోసం ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లితండ్రుల తోడ్పాటు అందించాలని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ పోలీసు రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ గీతాసింగ్, ఎంఈవో అబ్దుల్ రహమాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ అరుణకు బీజేపీ నేతల శుభాకాంక్షలు



ఎంపీ డి.కె.అరుణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 2 :** 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ బీజేపీ నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గురువారం మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె.అరుణను ఆమె స్వగృహంలో కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 50 శాతం పోలింగ్ బూత్ కమిటీలు పూర్తి చేసి, జిల్లా పార్టీకి అందజేయాలని సూచించినట్లు తెలిపారు. ఎంపీ అరుణను కలిసిన వారిలో బీజేపీ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ భాస్కర్, మోహన్ సింగ్, పసుల నర్సింహ్మా యాదవ్, శివారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, చేగు సుధాకర్, మల్‌రెడ్డి మహేందర్ రెడ్డి, అత్తాపురం మహేందర్ రెడ్డి, కృష్ణ, గడ్డమీది రాజు, ఇంద్రసేనా రెడ్డి, బాల్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, వన్నం శ్రీనివాస్, చౌడం శ్రీనివాస్, కల్వకోలు తిరుపతి తదితరులు ఉన్నారు.

## ఎంపీ అరుణను కలిసిన బిజెపి నేతలు



**కేశంపేట జనవరి 2 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా ఎంపీ డీకే అరుణ ను ఆమె నివాసంలో కలిశారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నిధులను మంజూరు చేయాలని బిజెపి నేతలు కోరారు అందుకు సానుకూలంగా స్పందించిన ఆమె సంక్రాంత్రి తరువాత గ్రామానికి వస్తానని గ్రామంలో ఉన్న సమస్యలను పరిశీలించి సరిపడ నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు పసుల నరసింహ యాదవ్, కల్వకోలు తిరుపతి, మాడమోని శ్రీనివాస్ గౌడ్, సురేష్, చెన్నయ్య పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి..కేసు నమోదు

**ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:** లారీ ఆపి ఓవ్యక్తిపై దాడి చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ బహుదూర్‌పురకు చెందిన మహమ్మద్ ఒమర్ అతని డ్రైవర్ సల్మాన్‌తో కలిసి యాదాద్రిభువనగరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు నుంచి అశోక్ లేలాండ్ ట్రాలీ (టిఎస్12యుడి-4810)లో హైదరాబాద్‌కు వస్తుండగా ఘట్‌కేసర్ బైపాస్ రహదారి ఎదులాబాద్ రోడ్డు వియూపి వద్దకు రాగానే ఇద్దరు యువకులు ట్రాలీని ఆపారు. మేడిపల్లికి చెందిన పవన్, ఘట్‌కేసర్‌కు చెందిన వినయ్‌కృష్ణలు బుల్లెట్ బైక్‌పై వెనుకాల వస్తూ ట్రాలీని ఫాలో చేశారు. వీరిద్దరు అండర్‌పాస్ వద్ద ట్రాలీని ఆపి ఒమర్‌తో వాగ్వివాదానికి దిగడంతో ఘర్షణ జరిగింది. దీంతో ఒమర్‌ను కొట్టగా పవన్ అనుచరులు కాళీసింగ్, దీపక్‌సింగ్, కేదర్‌సింగ్, పవన్‌రెడ్డిలు కూడా వచ్చి ఒమర్‌పై దాడి చేశారు. ఈమేరకు బాధితుడు ఒమర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్, అంకుశాపూర్ విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో శుక్రవారం నిర్వహణ పనుల కారణంగా కరెంట్ సరఫరాకు అంతరాయ ం కల్గుతుందని ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ 33/11 కేవీ ఉపకేంద్రం పరిధిలోని ఘట్‌కేసర్ పట్టణం, శివారెడ్డి గూడ, ఘణాపూర్, యంనంపేట్‌లలో ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంకుశా పూర్ 33/11 కేవీ ఉపకేంద్రం పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్, మాదారం, అంకు శాపూర్, చందుపట్లగూడ, బొక్కోనిగూడ, ఎదులాబాద్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

# నిరుపేదలకే పక్కా ఇళ్లు కేటాయిస్తా

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఫిబ్రవరి నుంచి సోనామసూరి రేషన్ బియ్యం



మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 2 :** గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదల వద్ద స్వయంగా వెళ్తా వాళ్లకు ఇండ్లు ఇప్పిస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని చౌదరిగూడ మండలం పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఇందిరమ్మ గృహాల సర్వే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, తదితర పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో పేద ప్రజల వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనే మహిళతో ఆయన స్వ యంగా మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు వచ్చే విధంగా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ వచ్చే నెల నుండి పేదలకు సోనామసూరి బియ్యం అందిస్తామని అన్నారు. గతంలో ఇచ్చిన ప్రభుత్వ బియ్యం బాగలేని కారణంగా పేదలు ఎం తో మంది వాటిని తినలేక ఇతరులకు ఇచ్చారని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంచి బియ్యాన్ని అందిస్తామన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లాల న్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపై విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టాలని, అందుకు తగిన విధంగా మన ప్రచారం ఉండాలని ఆయన పార్టీ వర్గాలకు సూచించారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలో కొత్త మెనూ ప్రకారం, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్ లో ఎస్సి, బిసి, మైనార్టీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో కొత్త మెనూ ను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టల్స్‌లో ప్రతి రోజు నూతన మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు రుచి కరమైన వంట చేయడం కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడము, వంట సామాగ్రి ఏర్పాటు, వంటకు ఉపయోగించే సరుకులు కూరగాయలు అన్నింటిలో నాణ్యత పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాఖల వారిగా రేట్ చాట్ ప్రాకారం కొత్త మెనూ పాటించాలని అధికారులకు ఆదేశించారు. హాస్టల్స్‌లో మైనర్ రిపైర్స్ పూర్తి చేయాలనీ, విద్యార్థులకు త్రాగునీరు,మరుగు దొడ్లు, ఫ్యాన్స్, కిటికీలు, డోర్స్ అన్నింటిని పూర్తి చేయాలనీ ఆదేశించారు.

**కుక్కల బెడద నివారణపై చర్యలు**

జిల్లాలో కుక్కల బెడద నివారణపై కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కుక్కల బెడద నివారించడానికి జిల్లాలోని 4 మున్సిపాలిటీలలో 4 ఏబీసీ సెంటర్స్ నెలకొల్పి స్థానిక పశువైద్యులచే కుక్కల జనన నియంత్రణ ఆపరేషన్స్ చేశామని అన్నారు. ఇప్పటి వరకూ 700 వరకు వీధి కుక్కలలో జనన నియంత్రణ ఆపరేషన్స్ పశు వైద్యులు చేశారని తెలిపారు. వీధి కుక్కలను పట్టడానికి ఆంధ్రా ప్రాంతానికి చెందిన అనుభవజ్ఞులైన వ్యక్తులను నియమించామని, పట్టిన కుక్కలను ఉంచడానికి 4 సెంటర్లలో ఒకొక్క చోట 50 కుక్కలను పెట్టడం కోసం ప్రత్యేక బోనులు తయారుచేయించి అందులో కుక్కలను విడివిడిగా ఉంచి జనన నియంత్రణ ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్స్ తర్వాత 5 రోజుల వరకు ఆహారం నీరు మందులు ఇచ్చి ఆ తర్వాత వాటి ప్రాంతలలో విడిచిపెడతారని తెలిపారు. అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, డీఆర్‌డీఓ శ్రినివాస్, ఎస్సి అభివృధ్ధి అధికారి మల్లేశం, బీసీ అధికారి ఉపేందర్, గిరిజిన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, మైనార్టీ అధికారి హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లేగదూడకు డోలాహరణం

### సాంప్రదాయ బద్ధంగా 21రోజుల ఉయ్యాల పండుగ

### నోరూరించే వంటకాలతో బంధు మిత్రులకు పసందైన భోజనాలు



లేగ దూడకు డోలాహరణ కార్యక్రమం నిర్వహిస్తున్న రైతు దంపతులు, వారి కుటుంబ సభ్యులు

**వికారాబాద్,జనవరి 2, ప్రభాతవార్త:** వారసుడు పుట్టాడంటే చాలు ఆ కుటుంబంలో సంతోషం అంతా ఇంతా కాదు. మగ పిల్లాడు పుడితే బంధు మిత్రులను పిలిచి ఉయ్యాలలో వేసి భారీ కార్యక్రమం చేస్తారు. విందుకు వచ్చిన వారు ఔరా అనిపించేలా నోరూరించే వంటకాలు వండి భోజనాలు పెడతారు. అదే తీరుగా ఓ రైతు కుటుంబంలోని దంపతులు సైతం తమ లేగదూడను ఉయ్యాలలో వేసి డోలోత్సవం నిర్వహించారు. మగ పిల్లాడో..ఆడ పిల్లనో పుడితే ధోలాహరణ విందు చేయడం పరిపాటే. ఇక్కడ లేగ దూడకి డోలాహరణం చేసి బంధు మిత్రులకు పసందైన భోజనాలు పెట్టారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం ఎన్కతల గ్రామంలో చోటు చేసుకుంది. ఎన్కతల గ్రామానికి చెందిన రైతు కుమ్మరి అంజయ్య, కమలమ్మ దంపతులకు పశువులంటే అమితమైన ప్రేమ. వీరు గత నాలుగు సంవత్సరాల క్రితం సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండలం తంగడిపల్లి గ్రామంలోని కోటి బిల్వ లింగేశ్వర్ ఆశ్రమం నుంచి ఓ ఆవు ని తెచ్చుకుని పెంచుకుంటున్నారు. ఆవుని ఎంతో మురిపెంగా చూసుకుంటూ కుటుంబంలోని మనిషిలా పెంచుకుంటున్నారు. ఆవుకి ఇప్పటి వరకు 3 ఆడ లేగలు పుట్టాయి. వాటిని తిరిగి కోటి బిల్వ లింగేశ్వర ఆశ్రమానికి దానంగా ఇచ్చారు. 4వ సారి ఆ గోవు లేగ దూడ కి జన్మనిచ్చింది. దీంతో ఆ రైతు దంపతుల ఆనందానికి అవధులు లేవు. ఇంటిలో మగ పిల్లాడు జన్మిస్తే ఎంత సంబరపడతారో..అంతకంటే రెట్టింపు రీతిలో సంబర పడ్డారు. అంతటితో ఆగకుండా మగ శిశువు జన్మిస్తే 21 రోజులకు ఏ విధంగా ధోలాహరణం చేస్తారో..అదే తీరుగా లేగదూడకు సైతం ఘనంగా ధోలాహరణం కార్యక్రమం నిర్వహించారు. బంధు మిత్రులను పిలిచి ముత్త్యైదువులతో పాటలు పాడించి ఊయలలో లేగ దూడను పడుకో బెట్టి జోల పాటలు పాడారు. ఆ లేగ దూడ సైతం మగ పిల్లాడు ఊయలలో ఎలా ఊగుతూ బంధువుల పాటలు వింటాడో..అదే తీరుగా ఊయలలో పరుండి బందువుల పాటలను వింటూ ధోలా హరణ కార్యక్రమానికి తాను అర్హుడనే అనే తీరుగా వ్యవహరించింది. ఈ ధోలా హరణ విందుకు బందువులే కాకుండా ఈ విచిత్రాన్ని చూసేందుకు గ్రామస్తులు సైతం అధిక సంఖ్యలో తరలివచ్చి లేగ దూడ ధోలాహరణ కార్యక్రమాన్ని కన్నులార తిలకించారు. వచ్చిన బంధువులకు, అతిథులకు ఆ రైతు దంపతులు సాదరంగా స్వాగతం పలికి, పసందైన వంటకాలతో భోజనాలు వడ్డించారు. దీంతో వచ్చిన వారు కడుపార భోజనాలు చేసి, లేగ దూడ చేసుకున్న అదృష్టాన్ని అందరు ముచ్చటించుకున్నారు. మరికొందరు ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ విందు ఆరగించి ఇళ్ళకు వెళ్ళిపోయారు.

# పర్యావరణ పరిరక్షణ పోస్టర్ ఆవిష్కరణ



పర్యావరణ పరిరక్షణ కోసం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 2, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణ కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన పోస్టర్‌ను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆవిష్కరించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆ పోస్టర్‌ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. కలెక్టర్ వెంట దీనిలో పాల్గొన్న తెలంగాణ నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరి సత్తయ్య మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణ కోసం రోజురోజుకు పెరుగుతున్న వాయుకాలుష్యాన్ని నివారించటానికి ప్రజలకు అవగాహన కల్పించటానికి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పోస్టర్‌ను రూపొందించిందన్నారు. మానవాళి, ప్రకృతి వైపరీత్యం ఏర్పడకుండ ఉండటానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. చెత్తను కాల్చుటం వల్ల వాయు కాలుష్యాన్ని పెంచు తుందన్నారు. విషపూరిత వాయువులను విడుదల చేస్తుందన్నారు. చెత్తను కాల్చటం వల్ల ఏర్పడే పొగ వల్ల శ్వాస సంబంధించిన సమస్యలు హృదయ రోగాలు, ఆస్తమాతో పాటు క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. ప్లాస్టిక్‌తో పాటు ఇతర పదార్థాలు కాల్చటం వల్ల డైయాక్సిన్, ప్యూరాన్స్ బెంజిన్ వంటి విష రసాయనాలు విడుదల అవుతాయని క్యాన్సర్‌ను సృష్టిస్తాయని అన్నారు. చెత్తను కాల్చటం వల్ల గ్రీన్ హౌజ్‌వాయువులు కార్బ న్‌డైయాక్సైడ్ మిథేన్ వంటివి విడుదల చేస్తాయని, భూగోళ ఉష్ణోగ్రతలను పెంచుతాయని, చెత్తను ప్లాస్టిక్‌తో కాల్చటం మానేసి గాలి కాలుష్యాన్ని అరికట్టాలని తెలంగాణ నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరి సత్తయ్య ప్రజలను కోరారు. చెత్తను కాల్చటం చట్టరీత్యా నేరమని, ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆయన సూచించారు. చెత్తను తడి చెత్త, పొడి చెత్తను వేరు చేస్తేనే తడి చెత్తను కంపోస్టు చేయవచ్చని, పొడి చెత్తను రూపుమార్చి వాడకంలోకి తేవచ్చని ఆయన సూచించారు.



మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## 4న మధురాపురానికి మంత్రి సీతక్క రాక

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 2 :** జనవరి 4వ తేదీన ఫరూఖ్‌నగర్ మండలం మధురాపురం గ్రామంలోని వివిధ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాల కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు రాబోతున్నట్లు షాద్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రాతి బాల్‌రాజ్ గౌడ్ తెలిపారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలం మధురాపురం గ్రామంలో బాల్‌రాజ్ గౌడ్‌తో పాటు మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు గ్రామంలో పర్యటించారు. ఇందులో భాగంగా గ్రామంలో దాదాపు సీఆర్ఎస్ గ్రాంట్స్ నుండి రూ.8 కోట్ల నిధులతో కమ్మదనం నుండి మధురాపురం, శేరిగూడ గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా సమాఖ్య భవనం, కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించనున్నట్లు వివరించారు.

ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

## ఉపాధ్యాయుల రక్షణకై ప్రత్యేక చట్టం తీసుకురావాలి

### టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతి



షాద్‌నగర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 2 :** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాములుపై అయ్యప్ప దుండగులు దాడికి పాల్పడ్డారని, వారిపై వెంటనే చర్యలు తీసుకొని దాడి చేసి అయ్యప్ప మూకలపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని, తక్షణమే ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి ప్లకార్డులతో నిరసన చేపట్టారు. విద్యార్థులకు విద్యను బోధించే ఉపాధ్యాయుడితోనే విద్యార్థి కాళ్లు మొక్కించడం, అసభ్య పదజాలంతో దూషించడం, విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని, ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు వెంకటయ్య, నర్సింలు, ఫరూఖ్‌నగర్ మండల ప్రధాన కార్యదర్శి బి.సత్యం, నాయకులు నర్సింలు, కృష్ణ, లక్ష్మీదేవమ్మ, సమత, జ్యోతిర్మయి, అరుణ, శేఖర్ గౌడ్, సురేందర్, శివరాములు, రవికుమార్, రాములు, మహేష్, డీటీఎఫ్ నాయకులు చంద్రశేఖర్, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్రోరైల్ పొడిగింపు పట్ల హర్షం


### సిఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నేతల దన్యవాదాలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 2, ప్రభాతవార్త**

మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట వరకు నగరం నుంచి రెండు రూట్లలో మెట్రో రైల్ కారిడార్‌ల పొడిగింపునకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినందుకు టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ కలిసి సిఎంకు దన్యవాదాలు తెలియజేశారు. గురువారం ఉదయం నగరంలోని సిఎం రేవంత్‌రెడ్డి నివాసంకు మర్యాదపూ ర్వకంగ వెళ్లి కలిసి మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాల వరకు మెట్రో రైల్, కారిడార్‌ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు సిఎం రేవంత్‌రెడ్డికి ఆయన దన్యవాదాలు తెలియజేశారు. సిఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం




సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్న నర్సింలుయాదవ్, వేణుగోపాల్‌రెడ్డి జైపాల్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్,నాయకులు తుంకి రమేశ్

**శామీర్‌పేట, జనవరి 2, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం నగరం నుంచి శామీర్‌పేట వరకు మెట్రో రైల్ ప్రాజెక్టును పొడిగించినందుకు పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసి సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేసి సిఎం రేవంత్‌రెడ్డికి దన్యవాదాలు తెలియజేశారు. మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎస్.అశోక్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్, కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, గౌస్‌బాబ, పి.లక్ష్మినారాయణ, రవీందర్‌గౌడ్, మురళిగౌడ్, ధర్మారెడ్డి, తుంకి మల్లేశ్, కె.కృష్ణారెడ్డి, ఎండి అఫ్జల్‌ఖాన్, వెంకటయ్య, నర్సింగ్‌రావు, రాజు, ఎం.అంజనేయులు, యాదగిరి, భాను పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిపెద్దేముల్



అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, జనవరి 2, ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి ఆశీస్సులలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆకాంక్షించారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని శంభులింగేశ్వర దేవాలయ ఆవరణలో మాజీ జడ్పిటిసి ధారాసింగ్ కుటుంబసభ్యుల అధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు దైవభక్తి కలిగియుండాలని అన్నారు. నిత్యం భగవన్నామస్మరణతో కష్టాలు దూరమై సుఖాలు ప్రాప్తిస్తాయని అన్నారు. అయ్యప్పస్వామి మాలధారణ భక్తులు ఆలపించిన గీతాలు ఎంతో అలరించి ఉత్సాహన్ని నింపాయి. అయ్యప్ప నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. అంగరంగ వైభవంగా నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజకు అయ్యప్ప భక్తులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు హాజరయ్యారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసిల్దార్, యంఈఓ

**పెద్దేముల్, జనవరి 2, ప్రభాతవార్త:** పెద్దేముల్ యంఆర్‌సి కార్యాలయ ఆవరణలో పిఆర్‌టియు టిఎస్ పెద్దేముల్ మండలశాఖ నూతన ఆంగ్ల సంవత్సర2025 క్యాలెండర్ ఆవిష్కరణను మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, మండల విద్యాదికారి నర్సింగ్‌రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుఅక్కమహదేవి, సునిత, జోజప్ప చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షులు పోల నవీన్‌కుమార్, ప్రధానకార్యదర్శి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్అధ్యక్షులు ద్యావరి నరేందర్‌రెడ్డి, కార్యదర్శులు హెచ్. ఆనంద్‌కుమార్, గోబ్ర్యానాయక్, జిల్లా బాధ్యులుపి, రవికాంత్‌రెడ్డి, యం.శంకర్, వి, శ్రీనివాస్, మండల అసోసియేట్ అధ్యక్షులు జి, బందెప్ప, సాదియా ఆహ్మది, కేవి రమణరావు, బి.రాజశేఖర్, నర్సిరెడ్డి, అన్నపూర్ణ ు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వచీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డిలను కోరారు. మంత్రి వెంకట్‌రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి హెచ్ఆర్‌డిసిఎల్ ద్వారా మంజూరు చేసిన రూ.30 కోట్లతో రోడ్డు అభివృద్ధి చేసేందుకు పనులు త్వరగా ప్రారంభించేలా అధికారులను ఆదేశించాలని ఆమె మంత్రిని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఎమ్మెల్సీ నిధులు మంజూరు చేసి ఘట్‌కేసర్ పట్టణాభివృద్ధికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు షాబాద్ మండలంలో ఎమ్మెల్యే, కలెక్టర్ పర్యటన..

**షాబాద్, జనవరి 02, ప్రభాతవార్త:** షాబాద్ మండల పరిధిలోని ఆస్పల్లిగూడ గ్రామంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి శుక్రవారం పర్యటిస్తున్నట్లు హార్టికల్చర్ అధికారిని కీర్తన గురువారం తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ లు ఆయిల్ ఫామ్ సాగును పరిశీలిస్తారన్నారు. ఆయిల్ ఫామ్ సాగు కోసం ప్రభుత్వపరంగా అందే రాయితీలను సైతం రైతులకు వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులుగా శ్రీను

**షాబాద్, జనవరి 02, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ 206 బూత్ కమిటీని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ అధ్యక్షులుగా శ్రీనుని ఏకగ్రీవంగా ఎన్నుకొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకుపోతున్నామని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులకు అందేలా కృషి చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గురుస్వామి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జి.టి.యూ. నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల



**మొయినాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎస్‌జిటియూ టిచర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు, గురువారం మొయినాబాద్ మండలంలోని పెద్దమంగళారం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణములో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవీష్కరించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా మొయినాబాద్ ప్రధానోపద్యాయులు రఘునాథ్ చేతుల మీదుగా ఆవీష్కరించడం జరిగింది, ఈ కార్యాక్రమానికి జిల్లా అద్యక్షులు డి.గణేష్, గౌరవ అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి, మండల అధ్యక్షులు లాల్లయ్య, మహిళ అధ్యక్షురాలు స్వప్న, మండల ప్రధాన కార్యాదర్శులు రవికాంత్ రెడ్డి, వెంకటేశం, తధితరులు కలిసి క్యాలెండర్ ఆవీష్కరించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఎస్.జి.టి.యూ. యూనియన్ ను ఇంకా ఎక్కువగా అక్టివ్ చేయాలని యూనియన్ మెంబర్లకు ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం మార్గం చూపాలని, మన యూనియన్ ద్వార ప్రతి ఉపాధ్యాయునికి మేలు జరిగే కార్యాక్రమాలు చేయాలని సంభాశించుకున్నారు,

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, జనవరి 2 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డుకు చెందిన బయ్యనగారి పెద్దరాములు అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

# ఉన్నతమైన చదువులకోసం ఎంతచేసినా తక్కువే

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### జూనియర్ కళాశాల నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం
### ఎమ్మెల్యేకు చెక్కు అందించిన సంజీవిని ప్రొడక్ట్ యజమాని పత్తిపాటి శ్రీధర్



ఎమ్మెల్యేకు చెక్కును అందజేస్తున్న రియల్టర్ శ్రీధర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 02 :** విద్య కోసం ఎంత చేసినా తక్కువేనని, సమాజంలో మనం చేసే మంచి పనులే ఎల్లకాలం తోడుంటాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన పున: నిర్మాణానికి సంజీవిని ప్రొడక్ట్ యజమాని, రియల్టర్ పత్తిపాటి శ్రీధర్ రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు. గురువారం శ్రీధర్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్, దాతశ్రీధర్‌ను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ డబ్బు, హోదా, పేరు, పలుకుబడి ఏవీ వెంటరావడని, చేసిన మంచి పనులు మాత్రం ఎప్పటికీ చరిత్రలో నిలిచి పోతాయన్నారు. ఈ ప్రాంత ప్రజల బిడ్డలు అత్యుత్తమంగా విద్యను అభ్యసించడానికి చేస్తున్న ప్రయత్నమే ఇదని తెలిపారు. ఎలాంటి స్వార్థం గానీ, లాభం గానీ ఆలోచించకుండా కళాశాల నిర్మాణం కోసం ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు కళాశాల నిర్మాణంలో పాలు పంచుకొని గర్వంగా మనదేనని చెప్పేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సత్కార్యాలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌ను సంజీవిని ప్రొడక్ట్ యజమాని, రియల్టర్ పత్తిపాటి శ్రీధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు అన్ని విధాలుగా ఎదగాలి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్ , ప్రభాతవార్త, జనవరి 02 :** షాద్‌నగర్ పద్మశాలి సంఘం భవనంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యమత్యంతో మెలిగి ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. సంఘం అభివృద్ధికి, భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.30 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఇందులో తక్షణ సాయం కింద ముందుగా రూ.15 లక్షలు కేటాయించారు. పద్మశాలీల కులవృత్తి ఎంతో నైపుణ్యంతో కూడినదని, వీరందరు దినదినాభివృద్ధి చెందాలని కోరారు. తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట జనార్ధన్ ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానించారు. అదేవిధంగా సంఘం సభ్యులు చెన్న బాలనఆరజు, చిలివేరు బిక్షపతి, దాస రాజేందర్‌లను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, బస్వం, దంగు శ్రీనివాస్ యాదవ్, రాయికల్ శ్రీను, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ఇస్సగారి రామస్వామి, మహిళ అధ్యక్షురాలు బాస వరలక్ష్మీ, మాజీ అధ్యక్షుడు పులిపాటి నరసింహులు, దాస కృష్ణయ్య, గౌరవ అధ్యక్షుడు బిజ్జుల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు :ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడుచౌదరిగూడ, జనవరి 02ప్రభాతవార్త:** గ్రామాలలో అర్హులైన ప్రజలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో చేపట్టిన ఇందరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో సర్వే చేస్తున్న అధికారులు అర్హులైన వారందని వివరాలను తప్పని సరిగా ఆన్‌లైన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు. కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు చందునాయక్, అంజనేయులు, శివమౌళి, రాంచంద్రయ్య, నర్సింహులు, శ్రీను, లింగంగౌడ్, బిమయ్య, గోపాల్, బాల్‌రాజు పాల్గొన్నారు.

# గోహత్యలు ఆపకపోతే మూల్యం తప్పదు: వైఎస్ఆర్

### -గోరక్ష, భజరంగ్‌దళ్ కార్యకర్తలపై ఎమ్మెల్సీవీరంగం
### -గోవుల అక్రమణ రవాణాను అరికట్టాలి



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:** గోవధపై నిషేధంపై సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికి ఆవుల అక్రమ రవాణా ఆగడం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గోరక్ష, భజరంగ్‌దళ్ కార్యకర్తలపై ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జారియాస్ ఆయన అనుచరులు దౌర్జన్యం చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండమడుగు నుంచి ఆవులను లారీలో అక్రమంగా బహుదూర్‌పురలోని జంతువధశాలకు తరలిస్తుండగా ఘట్‌కేసర్ బైపాస్‌రహదారిపై గోరక్ష, భజరంగ్‌దళ్ కార్యకర్తలు అడ్డుకోగా వారితో ఘర్షణ పడి లారీ యాజమాని డ్రైవర్‌తో ఆవులను తరలించాడని తెలిపారు. ఈఘటనలో పవన్, వినయ్‌కృష్ణలలతో పాటు మరికొంతమందిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి విచారిస్తుండగా ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జారియాస్ ఆయన అనుచరులు పీఎస్‌కు వచ్చి కార్యకర్తలపై వీరంగం సృష్టించిన విషయం తెలుసుకొని సుదర్శన్‌రెడ్డి చేరుకొని నిరసన తెలిపారు. గోరక్ష, భజరంగ్‌దళ్ కార్యకర్తలకు రక్షణ కల్పించాలంటూ పోలీస్‌స్టేషన్‌లో భైఠాయించి అర్థరాత్రి నుంచి ఉదయం వరకు పీఎస్‌లోనే నిద్రించారు. గురువారం ఉదయం బిజెపి, భజరంగ్‌దళ్, గోరక్ష కార్యకర్తలు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని సంఘీభావం తెలిపారు. భజరంగ్‌దళ్ రాష్ట్ర నాయకులు పవన్‌రెడ్డితో కార్యకర్తలపై కేసులు పడితే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఆవుల అక్రమ రవాణాను అడ్డుకొని గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారని గోవులను రక్షించేందుకు ప్రయత్నించిన కార్యకర్తలపై ఎంఐఎం దౌర్జన్యం చేయడం, పోలీసులు కేసులు పెట్టడాన్ని ఆయన ఆక్షేపించారు. బిజెపి, భజరంగ్‌దళ్ జిల్లా నాయకులు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని జరిగిన విషయం తెలుసుకొని బాధితులకు సంఘీభావం తెలిపారు.

## వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలి

**శంకర్ పల్లి, జనవరి 2, ప్రభాతవార్త:** శంకర్ పల్లి మీదుగా వెళ్లే వాహనదారులు రెండు రోజులపాటు ట్రాఫిక్ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ వెంకటేశం అన్నారు. శంకర్పల్లి పట్టణంలో జరిగే ।రిగినిలీతిబితిబి కార్యక్రమం కోసం ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. శంకర్ పల్లి పట్టణంలోని అతిథి గ్రౌండ్ లో ఈ నెల 3 నుండి 5 వరకు ।రిగినిలీతిబితిబీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కావున శంకరపల్లి పట్టణం నుండి వెళ్లే హెవీ లోడ్ వెహికల్స్ శంకరపల్లి పట్టణంలోకి రాకుండా ఈ క్రింది విధంగా దారి మళ్లించడం జరుగుతుందన్నారు. తాండూరు, వికారాబాద్ నుండి సంగారెడ్డి పటాన్చెరు వెళ్లే భారీ వాహనాలు మోమిన్ పేట్ సదాశివపేట నుండి సంగారెడ్డి పటాన్చెరు వెళ్లాలని, లేదా తాండూరు, వికారాబాద్ నుండి సంగారెడ్డి, బిడిఎల్, పటాన్‌చెరువుకు వచ్చే భారీ వాహనాలు ముత్తంగి టోల్ గేట్ వద్ద వీళిళి ఎగ్జిట్3 ద్వారా చేవెళ్ల గిళిశితి వీళిళి వెళ్లాలన్నారు. తీదిలి, పటాన్‌చెరువు, సంగారెడ్డి నుండి వచ్చే భారీ వాహనాలను కంది వద్ద సదాశివపేట మోమిన్‌పేట్‌పెద్దేముల్‌వికారాబాద్ తాండూరు మీదుగా మళ్లించాలని, పరిగి, షాద్‌నగర్ నుంచి సంగారెడ్డి, ఓడీఎఫ్, పటాన్‌చెరు వెళ్లే భారీ వాహనం శంషాబాద్ ఓఆర్ఆర్ నార్సింగి ఓఆర్ఆర్ ఎగ్జిట్3 మీదుగా ముత్తంగి టోల్‌గేట్ పటాన్‌చెరువు ముంబై హైవే మీదుగా వెళ్లాలన్నారు. సంగారెడ్డి, పటాన్‌చర్, బీడీఎల్ నుంచి షాద్‌నగర్, పరిగి వైపు వచ్చే భారీ వాహనాలు ఓఆర్ఆర్ ఎగ్జిట్3 మీదుగా ముత్తంగి టోల్‌గేట్‌శంషాబాద్ ఎగ్జిట్16బెంగుళూరు హైవేషాద్‌నగర్ మీదుగా వెళ్లాలని, నార్సింగి నుండి శంకర్‌పల్లికి వచ్చే భారీ వాహనాలను గిళిశితి నార్సింగి మొయినాబాద్ చేవెళ్ల వికారాబాద్ మీదుగా వెళ్లి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు.

## విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి : సిఐ సైదా

**గజ్వేల్, జనవరి 2 (ప్రభాతవార్త):** విద్యార్థి దశ కీలకమని, జీవితంలో మళ్లీ ఎప్పుడూ రాదని ఏది సాధించాలన్నా ఇప్పటి నుండే ప్రణాళికలు తయారు చేసుకోవాలని గజ్వేల్ సిఐ సైదా పేర్కొన్నారు. గురువారం ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావద్ద న్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వల్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని, పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. కష్టపడి చదవాల్సిన వయసులో చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. నూతన చట్టాలతో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని, నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠిన శిక్షలు అమలుచేయడం జరుగుతుందన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుతాం

### రిటైడ్ ఎసీపి బాలకృష్ణ, పాఠశాల జి.ఎం నాగేంద్ర



**మొయినాబాద్, డిసెంబర్ 02, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్న వయస్సులో చురుగ్గా క్రీడల్లో పాల్గొనాలని, అవి విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు వారి శారీరక దారుఢ్యానికి ఎదుగుదలకు ఎంతో ఉపమోగపడుతాయిని రిటైర్డ్ ఎసిపి బాలకృష్ణ, శ్రీచైతన్య పాఠశాలల జిఎం. నాగెంద్రా అన్నారు, గురువారం మొయినాబాద్ మండలంలోని శ్రీచైతన్య పాఠశాలలో హైద్రాబాద్ జోన్1 లో జోనల్ క్రీడా పోటీలు నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధిలుగా రిటైర్డ్ ఎసిపి బాలకృష్ణ, శ్రీచైతన్య పాఠశాలల జిఎం. నాగెంద్రా, శ్రీచైతన్య డైరెక్టర్ శ్రీధర్, చేవెళ్ల ఎసిపి కిషన్, మొయినాబాద్ సిఐ పవన్ కుమార్ రెడ్డి, ఎంఈవో వెంకటయ్య, హాజరయ్యారు, మంగళ వాయిద్యాలతో జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోనల్ మీట్ విద్యా సంవత్సరం 2025 ను రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని ఉన్న శ్రీచైతన్య కళాశాలలోని విశాల మైన మైదనంలో ఆహలాదకరంగా ఉన్న వాతవరణంలో క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి, ఆధునిక పోటీ ప్రపచంలో విద్యార్థులకు కేవలం చదువు, చదువు అంటు పొద్దున సూర్యుడు ఉదయించక ముందు, పాఠశాలలోకి పంపి, సూర్యస్తమయేవరకు చదువు చదువు అనే బారం మెపుతున్నారని, దానికితో విద్యార్ది దశ నుండి విద్యార్థుల పై తీవ్ర వత్తిడి కలిగి రకరకాల వ్యసనాలకు బానిసలవుతున్నారన్నారు ఈ క్రీడల్లో మొయినాబాద్, శంకపల్లి, చేవెళ్ల, కందుకూర్, భువనగిరి, మండలాల విద్యార్థులు పాల్గొన్నారు, ఆ కార్యాక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాల్‌రాజ్, శ్రీచైతన్య డైరెక్టర్ శ్రీధర్, చేవెళ్ల ఎసిపి కిషన్, మొయినాబాద్ సిఐ పవన్ కుమార్ రెడ్డి, ఎంఈవో వెంకటయ్య, శ్రీచైతన్య పాఠశాల జోన్ 1 ఏజిఎం. పల్లే వెంకటేష్, అకాడమీ జోనల్ కో ఆర్డినేటర్, స్వామి, ప్రన్సిల్స్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తధితరులు పాల్గొన్నారు,

### భౌతికకాయాన్ని సందర్శించిన
## చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి

**కోట్‌పల్లి, జనవరి 02, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని ఒగులాపూర్ గ్రామానికి చెందిన బి. నర్సిములు గత నెల 31, అర్థరాత్రి గ్రామానికి చెందిన బైక్ మీద వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురి అయ్యాడు. వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య నిమిత్తం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పోందుతున్న నర్సిములు బుధవారం నాడు రాత్రి మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి వెంటనే ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించి డాక్టర్లతో మాట్లాడి మృతదేహం అంబులెన్స్ ఏర్పాటు చేసి తరలించారు. వారి తమ్ముడు యాదగిరి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి అండగా నిలుస్తామని మహేందర్‌రెడ్డి పేర్కోన్నారు. బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులుగా శ్రీను.. షాబాద్, జనవరి 02, ప్రభాతవార్త: మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ 206 బూత్ కమిటీని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ అధ్యక్షులుగా శ్రీనుని ఏకగ్రీవంగా ఎన్నుకొని మాట్లాడారు. ఈ సందర్బంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకుపోతున్నామని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులకు అందేలా కృషి చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గురుస్వామి, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

### దోమ పిఎసిఎస్ చైర్మెన్‌గా యాదవరెడ్డి ప్రమాణస్వీకారం

**దోమ.జనవరి 2 ప్రభాతవార్త.** నేడు దోమ మండల కేంద్రములోని (మోత్కూర్) ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం చైర్మెన్‌గా యాదవరెడ్డి ప్రమాణస్వీకారం చేయనున్నారు. గతంలో ఉన్న గుండాల్ గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలో 10 మంది డైరెక్టర్ల సమక్షములో చైర్మెన్‌గా ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి రావడంతో చైర్మెన్‌పదవి కాంగ్రెస్‌నాయకులకు రావాలని ఈ విషయంపై గురువారం నాడు ప్రాథమిక వ్యవసాయభవనంలో 10 మంది డైరెక్టర్ల సమక్షములో అవిశ్వాస సమావేశం నిర్వహించారు. ఈ సమావేశతీర్మాణంలో నెగ్గిన గూడుర్ గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ యాదవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రారం నాడు సంఘం ఆవరణలో ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి సమక్షములోప్రమాణస్వీకారం చేయనున్నట్లు మండలములోని కాంగ్రెస్ కార్యకర్తలు హాజరుకావాలని నూతన అద్యక్షులు యాదవరెడ్డి తెలిపారు.

### సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**మేడ్చల్, జనవరి 2. ప్రభాతవార్త ః** మేడ్చల్‌కు మెట్రో పొడిగింపునకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు గాను మేడ్చల్ పట్టణంలో సీఎం చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. మేడ్చల్‌కు మెట్రో వస్తే ఇక్కడి ప్రజలు రవాణ సౌకర్యం మెరుగుపడి ఇబ్బందులు తీరుతాయని ఈ సందర్భంగా పలువురు నేతలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. నూతన సంవత్సర కానుకగా పారడైజ్ నుండి మేడ్చల్, జేబీఎస్ నుండి శామీర్ పేట్ వరకు మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ప్రకటనపై మేడ్చల్ మండల ఉమ్మడి కాంగ్రెస్ నేతలు సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమణరెడ్డి గారు, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయి పేట శ్రీనివాస్, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నరసింహారెడ్డి, గుండ్లపోచంపల్లి, మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్లు ప్రభాకర్, రమేష్, నాయకులు సురేందర్ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాకు అంతరాయం

### -నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్
### -ట్యాంకర్ తో నీరు అందిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

**దుద్యాల్, జనవరి 02, ప్రభాతవార్త:** దుద్యాల మండల కేంద్రంలో మిషన్ భగీరథ వాటర్ సప్లై ఆగిపోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. పంచాయితీ సెక్రటరీ సత్యానారాయణను సంప్రదించగా గత నాలుగు రోజుల నుండి మిషన్ భగీరథ వాటర్ సప్లై నిలిచిపోయిందని, ప్రజలకు ఇబ్బంది కాకుండా గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నిరంతరం తాగునీటిని అందిస్తున్నామన్నారు. రోడ్ వర్క్ లో పైపులు పగిలి ఇబ్బందులు ఏర్పడడం వల్ల సప్లై నిలిచిపోయినట్లు తెలిపారు. సప్లై ను వెంటనే పునరుద్ధరించి తాగునీటిని అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ అధికారులు



ఎమ్మెల్యే శంకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న రెవెన్యూ సిబ్బంది

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 02) :** 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల రెవెన్యూ సిబ్బంది స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండల తహసీల్దార్ పార్థసారధి, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్, ఆర్‌ఐలు సలీం, రోజ తదితర సిబ్బంది ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వ ఉద్యోగులకు అంతా మంచే జరగాలని, పేద ప్రజలకు, రైతులకు నిస్పక్షపాతంగా ప్రభుత్వ సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వ ప్రతిష్ట పెంచే విధంగా ఉద్యోగులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య, హరినాథ్ రెడ్డి, అగ్గనూరు బస్వం, జగన్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు.

**వ్యాపారవేత్తల ఆధ్వర్యంలో**

షాద్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు వ్యాపారవేత్తలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను కలిసిన వారిలో దండు వాసు, జగదీశ్వర్ శర్మ, మోముల వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

**చిన్నశంకరంపేట, జనవరి 2, ప్రభాతవార్త:** మండల పరిధి కామారం తండా, మిర్జాపల్లితండా, చందంపేటలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ మౌలాలి వారి సహకారంతో కంటి పరీక్షలను చేయించారు. కార్యక్రమంలో వైద్యుడు ఎమ్మెన్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వే


ఇందిరమ్మ ఇళ్ళసర్వే చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి

**కోట్‌పల్లి, జనవరి 02, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక శరవేగంగా కొనసాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి నిరుపేద వారికి రూ. 5, లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోట్‌పల్లి మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారుల ఎంపిక సర్వే వేగం పుంజుకుంది. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిరుపేదలకు అందలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం మొదటగా స్థలం ఉండి రేషన్‌కార్డు ఉన్న నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తుల వచ్చిన వాటి లీస్టు ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి యాప్‌ద్వారా కుటుంబాలు సర్వే చేస్తున్నారు. అదే విధంగా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 756, కుటుంబాల పేర్లు వచ్చాయని ఇందులో దాదాపు 650, పైగా కుటుంబాల సర్వే కుడా చేయడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మిగుత కుటుంబాలు సర్వే కుడా త్వరలోనే పూర్తి చేయడం జరుగతుందని ప్రతి ఒక కుటంబ సభ్యులు సర్వేకు సహకరించాలని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో కారోబార్ అశోక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మారిన రోడ్లు


ఆదిభట్ల నాదర్ గుల్ ప్రాంతాలలో అస్తవస్తంగా మారిన రోడ్లు

**ఆదిభట్ల జనవరి 2 ప్రభాత వార్త;** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో గల ఆదిభట్ల నాదర్ గుల్ ప్రాంతాలలో రోడ్లు అస్తవస్తంగా తయారయ్యాయి. దీంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజు హైదరాబాద్ వెళ్లే ఉద్యోగస్తులకు రోడ్డు ప్రయాణం నరకయాతనగా తయారయ్యింది. అంతర్గత రహదారులు లేకపోవడం పరిస్థితి తీవ్రమైంది. ఒక వైపు సిసి రోడ్లు, మరోవైపు ప్రధాన రహదారులు మరమ్మత్తులు నోచుకోవడం లేదు. కాబట్టి వీలైనంత తొందరలో ఈ రోడ్ల సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు వాపోతున్నారు. వీటివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉండడంతో మరమ్మత్తులు చేయించాలని కోరారు

## క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, జనవరి02, ప్రభాతవార్త:**
రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (టిఎస్ఎస్టీయూ) నూతన క్యాలండర్‌ను నగరంలోని తన నివాసంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఎస్టీయూ రంగారెడ్డి జిల్లా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌లను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్టపాక ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి, రాష్ట్ర బాధ్యులు భార్గవి ,కృష్ణారెడ్డి, శంకర్ మాతంగి, సభ్యులు పురుషోత్తంరెడ్డి, ఆమనగల్లు మండల అధ్యక్షులు కసిరెడ్డి అశోక్ొండ్డిలతోపాటు ఇతర ప్రతినిధులతో కలిసి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈసంధర్భంగా వారు ఎమ్మెల్యేతో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పరమేష్, మండల అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా కౌన్సిలర్ రాజశేఖర్, యాచారం మండలం అధ్యక్షులు బాలకృష్ణ, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు తిరుమలేష్, రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, జిల్లా కౌన్సిలర్ గఫార్, ఆమనగల్లు మండలం రిటైర్డ్ ఎస్‌టియు అధ్యక్షులు విద్యాధర్, మహాలింగం, విష్ణువర్ధన్ రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో పట్టణాభివృద్ధికి స్వచ్ఛంద సహకారం


స్వచ్ఛందంగా నిర్మాణాలను తొలగిస్తున్న మండల మురళీధర్ రావు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 02) :** షాద్‌నగర్ పట్టణ చౌరస్తా నుండి అన్నారం జంక్షన్ వరకు జరుగుతున్న పాత జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రముఖ పౌల్ట్రీ వ్యాపారవేత్త, ఉషోదయ, సహస్ర బిల్డింగ్ యజమాని మండల మురళీధర్ రావు స్వచ్ఛందంగా తన స్థలంలో ఉన్న కాంపౌండ్ వాల్, గేటు మొత్తాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవానికి ఈ బిల్డింగ్ స్థలంపై తెలంగాణ హైకోర్టులో స్టే ఉందని, గతంలో కొందరి వల్ల కోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని, తనకున్న స్థలం మొత్తం న్యాయంగా కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభ్యర్థన మేరకు పట్టణ అభివృద్ధి కోసం ప్రస్తుతం మార్కెట్ విలువ సుమారు మూడు కోట్ల రూపాయల స్థలాన్ని ఎలాంటి నష్ట పరిహారం ఆశించకుండా స్వచ్ఛందంగా తొలగిస్తున్నట్లు తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఎన్నిక

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 2 :** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా దండు రాహుల్ గుప్త, ప్రధాన కార్యదర్శిగా దోమ నరసింహ్మ, కోశాధికారిగా నీల రవీందర్‌లను నియమించారు. ఇందుకు గాను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గందె సురేష్‌లకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# ఓఆర్ఆర్ మీదుగా బైపాస్ బస్సులను పెంచండి

- -బస్సుల కొరతతో ప్రయాణికుల అవస్థలు
- -గంట గమ్యానికి...రెండున్నర గంటల ప్రయాణం
- -మొక్కుబడిగా నగర శివారులకు బస్సుల రాకపోకలు
- -తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**ఆమనగల్లు, జనవరి2, ప్రభాతవార్త:**
కల్వకుర్తి డిపో నుండి హైదరబాద్ నగర శివారులకు ఓఆర్ఆర్ మీదుగాబస్సుల సంఖ్యను పెంచాలని ప్రయా ణికులు డిమాండ్ చేస్తున్నారు. రోజురోజుకు పెరిగి పోతున్న ప్రయాణికుల సంఖ్యకు అను గుణంగా బస్సు సర్వీసులు లేకపోవడంతో నగరానికి చేరు కోవడానికి ప్రయాణికులు విలువైన సమయాన్ని కోల్పోవలసి వస్తుంది. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల ప్రజలు అధిక సంఖ్యలో నగర శివారు ప్రాంతాలైన ఔటర్ రింగురోడ్డు పరిసర ప్రాంతాలలో అధికంగా నివ సిస్తున్నారు. మన్నెగూడ, రాగన్నగూడ, తుర్క యాంజాల్, గుర్రంగూడ, బీఎన్‌రెడ్డి, హస్తీ నాపురంతోపాటు ఇటు మంగళపల్లి, శేరిగూడ ప్రాంతాలకు ప్రయాణికుల రాకపోకలు విపరీతంగా పెరిగి పోయాయి. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలో ప్రయా ణాలు మరింత పెరిగిపోయాయి. దీంతో అన్ని రూట్లు రద్దీగా దర్శనం ఇస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతాలకు చేరుకోవడానికి ఉదయం, సాయ ంత్రం వేళల్లో మాత్రమే బస్సులు అందు బాటులో ఉన్నాయి. ఉదయం 9 గంటలకు 10 గంటలకు, తిరిగి సాయంత్రం 3:30, 4:30, 5:30 గంటలకు కల్వకుర్తి డిపో నుండి తుక్కుగూడ ఓఆర్ఆర్ మీదుగా వయా మన్నె గూడ, తుర్కయంజాల్, బీఎన్‌రెడ్డి, హస్తీ నాపురం, రింగురోడ్, కర్మన్‌ఘట్, చంపాపేట్ మీదుగా సంతోష్‌నగర్‌కు బస్సులు చేరుకుంటున్నాయి.


.రద్దీతో బయలుదేరుతున్న ఆర్టీసీ బస్సు

ఈ బస్సు సర్వీసులకు విపరీతమైన ప్రయాణికుల తాకిడి పెరిపోయింది. దీంతో మరిన్ని బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సంతోష్‌నగర్ మీదుగా నగరశివారులకు ప్రయాణం సమయం వృధా అవుతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన నగర శివారుల రాకపోకల దృష్ట్యా ఔటర్ మీదుగా మరిన్ని బస్సు సర్వీసులను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే నగరశివారుల నుండి కల్వకుర్తి నియోజకవర్గంలోని మండలాలకు చేరు కోవాలంటే ఉదయం మూడు బస్సు సర్వీసులు మాత్రమే ఉన్నాయని, అది కూడా 10గంటల లోపు ఉన్నట్లు పలువురులు తెలిపారు. ఇవి తప్పితే కల్వకురి ప్రాంతాలకు రావడానికి సంతోష్ నగర్ మీదుగా చుట్టూ ప్రయాణం సాగించ వలసిందేనని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. అలాగే కెపాసిటీ మించి ప్రయాణికులను ఎక్కించు కుంటుండడంతో ఆర్టీసీ ప్రయాణం అవస్థల ప్రయాణంగా మారిపోయిందని మరికొందరు ఛమత్కరిస్తున్నారు. ప్రస్తుతం నగర శివారుల ప్రయాణం రద్దీతో ప్రయాణం మరింత జఠిలంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పహాడిషరిఫ్, చంద్రయాణగుట్ట, మిధాని స్టాపులతో పాటు మరికొన్నింటిని తుక్కుగూడ, ఔటర్‌రిర్ రోడ్డు మీదుగా నగరానికి చేరుకోవాలి. ఇంతేకాకుండా బాలాపూర్, మంద ్మల్లమ్మ ప్రాంతాల కలుప ుకుంటూ సంతోష్‌నగర్ చేరు కునేలా సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. నగరానికి చేరు కునేందుకు ఈ మూడు రూట్లలో (చంద్ర యాణగుట్ట, బాలాపూర్, ఔటర్ రింగురోడ్డు) నిరంతరం బస్సు సర్వీసులు అందుబాటులో ఉండాలని అప్పుడే ప్రయాణాలు సులభతరమ వుతాయని ప్రయాణికులు తమ అభిప్రాయాలను తెలుపుతున్నారు.

## పాలక మండలిలో వెంకట్‌రెడ్డికి అవకాశం


ఎమ్మెల్యే యాదయ్యను సన్మానిస్తున్న డైరెక్టర్ వెంకట్‌రెడ్డి

**నవాబుపేట జనవరి 2, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లోని గడిమల్కాపూర్ పూల మార్కెట్ పాలక మండలిలో మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామానికీ చెందిన రావుగారి వెంకట్‌రెడ్డికి మరోసారి డైరెక్టర్‌గా స్థానం దక్కింది. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో చేవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వెంకట్‌రెడ్డి ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండవ సారి మార్కెట్ కమిటీలో స్థానం లభించడం అభినందనీయమని అన్నారు. మండలంలో పూలు సాగుచేసే రైతుల పక్షాన ఉండాలని వారికీ మార్కెట్లో ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, బీ బ్లాక్ అధ్యక్షుడు పూలీసు మదుసూధన్‌రెడ్డి, సీనీయర్ నాయకులు టీ ప్రభాకర్, సంగారెడ్డి తదుతరులు పాల్గొన్నారు.

## కోదండ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మల్రి నిరంజన్ రెడ్డి


శుభాకాంక్షలు తెలియజేసిన మల్రి నిరంజన్ రెడ్డి

**ఆదిభట్ల జనవరి 2 ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి గారు పాల్గొన్నారు. అలాగే ఈరోజు కోదండ రెడ్డి గారి జన్మదిన కావడంతో వారికి జన్మదిన శుభాకాంక్షలు కూడా తెలియజేయడం జరిగింది. అనంతరం శాలువాతో సన్మానించి కేకు కట్ చేసి స్వీట్లు పంచడం చేశారు. అనంతరం ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ నా రాజకీయ గురువు అయిన కోదండ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పుట్టినరోజు మరిన్ని జరుపుకోవాలని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు.

# ఎమ్మెల్యే శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ అధికారులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 02) :** 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల రెవెన్యూ సిబ్బంది స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండల తహసీల్దార్ పార్థసారధి, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్, ఆర్ఐలు సలీం, రోజ తదితర సిబ్బంది ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వ ఉద్యోగులకు అంతా మంచే జరగాలని, పేద ప్రజలకు, రైతులకు నిస్పక్షపాతంగా ప్రభుత్వ సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వ ప్రతిష్ట పెంచే విధంగా ఉద్యోగులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, రఘు, పట్టణ పార్టీఅధ్యక్షుడు చెన్నయ్య, హరినాథ్‌రెడ్డి, అగ్గనూరుబస్వం, జగన్, చంద్రశేఖర్, పాల్గొన్నారు. షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయ లక్ష్మీ ఆధ్వర్యంలోనూతన సంవత్సరం సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారవేత్తల ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు వ్యాపారవేత్తలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను కలిసిన వారిలో దండు వాసు, జగదీశ్వర్ శర్మ, మోముల వినోద్ కుమార్ ఉన్నారు.


ఎమ్మెల్యే శంకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న రెవెన్యూ సిబ్బంది

## అధిక ధరలకు స్టాంపు పేపర్ల అమ్మకాలు

### స్టాంప్ పేపర్లను ఎక్కువ ధరకు అమ్ముతున్న స్టాంప్ వెండర్లు కొమ్ము కాస్తున్న సంబంధిత సబ్ రిజిష్టార్లు



స్టాంప్ పేపర్లు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 02) :**
తెలంగాణలో ముందే రియల్ ఏస్టేట్ లేక ఇబ్బందులకు గురవుతుంటే.. అమ్మకాలు, కొనుగోలు, స్కాలర్‌షిప్స్ కోసం, విద్యార్థుల అఫిడవిట్ల కోసం రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద స్టాంపు వెండర్ల దగ్గరికి వెళితే వంద రూపాయల విలువైన స్టాంప్ పేపర్‌ను 150 రూపాయలకు, రూ.50 విలువైన స్టాంప్ పేపర్‌ను రూ.70కి విక్రయిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ల దృష్టికి తీసుకువెళ్లినా వారు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఎక్కువ మాట్లాడితే స్టాక్ లేదు అంటున్నారు.

ఇలా బ్యాంక్ ఫ్రాంక్లిన్ మిషన్లు కూడా ఆఫీసులో పనిచేయడం లేదు. బయట ఎంత అడిగితే అంత ఇవ్వాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాత పై అధికారులు కళ్లు తెరిచి కొద్దిగా పట్టించుకోవాలంటూ బాధితులు మొరపెట్టుకుంటున్నారు. ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులు రద్దు చేయాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉప్పల ట్రస్ట్ సేవలు అభినందనీయం

**కడ్తాల్, జనవరి2, ప్రభాత వార్త:**
ఉప్పల ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, చేస్తున్న సేవలు అభినందనీయమని, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు, మండల కేంద్రంలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గిద్దంగుల మాజీ చైర్మన్ రజిని, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, జడ్పిటిసి దసరత్ నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచి గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి లతో కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ప్రజలకు సేవచేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 650 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, మాజీ వైఎస్ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ సెవ్య నాయక్, మాజీ ఉప సర్పంచులు, కడారి రామకృష్ణ, పాండు నాయక్, గంప శీను, బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిక్య, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, తదితరులు

# నైతికతకు, పారదర్శకతకు మార్గదర్శి జర్నలిజం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 02) :** : ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభం అయిన జర్నలిజం సత్యం, నైతికత, పారదర్శకతకు మార్గదర్శిగా నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. జిల్లా ప్రతినిధి మల్లేష్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరాల క్యాలెండర్‌ను ఎమ్మెల్యే శంకర్, టీయూడబ్ల్యుజే 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు ఎం.డి. ఖాజాపాషా (కేపీ), మెయిన్ స్ట్రీమ్ అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, నరసింహ్మా రెడ్డి, నరేష్, అలుగొండ శీనయ్య, బూర్గుల మల్లేష్‌తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, కొత్తపేట ఉస్మాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంగు శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్, యువనేత జాంగారి రవి, నాయకులు కుమార్ గౌడ్, అనిల్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలెండర్‌ఆవి ఆవిష్కరించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. వాస్తవాలను నిత్యం ప్రతిబింబిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగాఉంటున్న మీడియాఅని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం సత్యాన్వేషణలో ప్రజలకు మేలు చేసే విధంగా మీడియా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.


# క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం


ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కడ్తాల్, జనవరి 2, ప్రభాత వార్త:** కడ్తాల్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 బటర్ ఫ్లై సిటీ మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తి.దిది కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గార్లు విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడలో మనిషి శరీరం మొత్తం కూడా వ్యాయామం చేయడం జరుగుతుందని కాబట్టి క్రికెట్ ఆటవల్ల మనిషికి మానసిక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత నెలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను గ్రామస్థాయి నుండీ జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని అన్నారు.

కడ్తాల్ మండల కేంద్రంలోని క్రీడా మైదానం ఎర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ కమిటీ సభ్యులు బాలాజీ సింగ్, పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాలాల్ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల పోతుగంటి అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రామచందర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోసు రవి, టౌన్ అధ్యక్షుడు భాను కిరణ్ నాయకులు జాంగిర్ బాబా, జాంగిర్ అలి, మలే మల్లేష్ గౌడ్, జాంగిర్ బాబా, సత్యం యాదవ్, యాదగిరి రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు

## జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌ను కలిసిన మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్


జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న సయ్యద్ సాదిక్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 02 :** తెలంగాణ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్‌ను లారీ యజమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నవాజ్ గోరీ, షాహీర్‌లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## మండలపరిషత్ అధికారుల సంఘం అధ్యక్షులుగా మహేశ్‌బాబు

**దోమ. జనవరి2 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా మండల పరిషత్ అబివృద్ధి అదికారుల సంఘంఅధ్యక్షులుగా దోమ మండల పరిషత్ అబివృద్ధి అదికారి హెచ్ మహేశ్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వికారాబాద్‌జిల్లాలోని 18 మండలాల అబివృద్ధి అదికారులు, జిల్లాలోని అన్నిశాఖల అదికారులు సమావేశం నిర్వహించారు. ప్రదానకార్యదర్శిగా అనురాధ నవాపేట్ మండలము, కోశాదికారిగా నర్సిములు దారూర్ మండలము, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వెంకన్నబొంరాసిపేట్ మండలము, విశ్వనాథ్ తాండూర్‌మండలము, ఉషశ్రీ కొడంగల్ మండలములను ఏకగ్రీవంగా ఎన్నుకొని జిల్లాఎలక్షన్ అదికారి శ్రీరాములు చేతులమీదుగా దృవీకరణ పత్రంపొందినట్లు నూతన అద్యక్షులు దోమ మండల పరిషత్ అదికారి మహేశ్‌బాబు తెలిపారువిద్యార్థులకోసం 100 టవల్స్‌ను అదికారులు అందజేశారు.